# 93- పాటల నిషిద్ధత

﴿ وَمِنَ النَّاسِ مَنْ يَشْتَرِي لَهْوَ الْحَدِيثِ لِيُضِلَّ عَنْ سَبِيلِ اللَّهِ بِغَيْرِ عِلْمٍ ويتخذها هزوا ﴾

జ్ఞానం లేకుండానే ప్రజలను అల్లాహ్ మార్గం నుండి తప్పించటానికీ, ఈ మార్గం వైపునకు పిలిచే పిలుపును ఎగతాళి చేయటానికీ, మానవులలోనే మనస్సును రంజింపజేసే ప్రసంగాన్ని కొనుక్కొని తీసుకు వచ్చేవాడు కూడా ఒకడు ఉంటాడు. (31: లుఖ్మాన్: 6).

عن أبي مالك الأشعري ﷺ أنه سمع النبي ﷺ يقول: ((ليكونن من أمتي أقوام يستحلّون الحر والحرير والخمر والمعازف، ولينزلنّ أقوام إلى جنب علم يروح عليهم بسارحة لهم، يأتيهم . يعني الفقير. لحاجة فيقولوا: ارجع إلينا غدا، فيبيتهم الله، ويضع العلم ويمسخ الآخرين قردة وخنازير إلى يوم القيامة))

**"నా అనుచరుల్లో కొందరు వ్యభిచారాన్ని, పట్టును, మత్తుపానీయాలను, వాద్యమును ధర్మసమ్మతమైనవిగా చేసుకుంటారు. (వాస్తవానికి అవి నిషిద్ధం) వారిలో కొందరు ఒక పర్వతపుటంచున నిలుస్తారు. సాయంకాలమున వారి వద్దకు వారి మేకలకాపరి వస్తాడు. ఒక బీదవాడు అతనికి అవసరమున్న వస్తువును అడుగుతూ వస్తాడు. 'నీవు రేపు వచ్చేయి' అని వారంటారు. అదే రాత్రి అల్లాహ్ వారిపై ఆ పర్వతాన్ని పడవేసి నాశనం చేస్తాడు. అందులో మరి కొందరిని కోతి, పందిగా మార్చేస్తాడు. వారు ప్రళయం వరకు (అదే శిక్ష అనుభవిస్తూ ఉంటారు)"** అని ప్రవక్త ﷺ చెప్పగా విన్నట్లు అబూ మాలిక్ అష్అరి ﷺ ఉల్లేఖించారు. (బుఖారి).

## విశేషాలుః

1- వాద్యము, పాటలు నిషిద్ధం. అవి పనికిమాలినవి, నిషిద్ధమైనవి.

2- వాటిని ప్రవక్త ﷺ అనుచరజాతిలో కొందరు ధర్మసమ్మతంగా చేసుకుంటారు.